**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

శ్రీరామమంత్రి, దాసు

తెలుఁగునాడు అను ఆంధ్రవీధి లో బ్రాహ్మణప్రశంస : 1.భాగము

బెజవాడ, 1929

Record no.178

Śrīrāmamantri, Dāsu

Telum̐gunāḍu anu Āṃdhravīdhi lō
Brāhmaṇapraśaṃsa : 1.bhāgamu

Bejavāḍa, 1929

Record no.178

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

## Bibliographic Record Target

శ్రీరామమంత్రి, దాసు.

తెలుఁగునాడు అను ఆంధ్రవీధి లో బ్రాహ్మణప్రశంస : 1.భాగము / దాసు శ్రీరామమంత్రి చే రచియింపఁబడియె.- బెజవాడ : వాణీ ముద్రాక్షరశాల, 1929.

2, 2, 48p. ;18 cm.

Record no.178

Śrīrāmamantri, Dāsu.

Telum̐gunāḍu anu Āṃdhravīdhi lō Brāhmaṇapraśaṃsa : 1.bhāgamu / Dāsu Śrīrāmamantri cē raciyimpam̐baḍiye.- Bejavāḍa : Vāṇī Mudrākṣaraśāla, 1929.

2, 2, 48p. ;18 cm.

Record no.178

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB

Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం.

పుస్తకము పేరు తెలుగునాడు
గ్రంథకర్త [illegible]
పుస్తకము సంఖ్య 9369

రాజారామ మోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్
వారి గ్రాంటుతో బైండింగ్ చేయబడినది.

రామ బైండింగు వర్క్సు, రెడ్డిగారి మేడవద్ద చీరాల.

9369

9369

రస్వత నికేతనము, వేటపాలెము.

తరగతి

9369

సంఖ్య. 894.8117

దికి క్రింద కడపటిదిగ యున్న తేదీలోపల [illegible]ను
చేయవలెను.

(శ్రీ)అత్రివాణీ ప్రెస్, బాపట్ల

శ్రీ

నము, వేటపాలెం.

నిపోవుట కొరకైన దరఖాస్తు.

వృత్తి.

తాలూకా పోస్టు

తాలూకా పోస్టు

ధాలయ నిబంధనలు చదువుకొన్నాను. యిప్పు
ెప్పుడైనను గావింపబడు నిబంధనల మార్పులకును
ండగలవాడను.

దరఖాస్తు దారుని సంతకము.

న్నాను. యీ దరఖాస్తుదారున కిచ్చు చుండెడి

# తెలుంగునాడు.

అను ఆంధ్రవీధి లో

## బ్రాహ్మణప్రశంస

VETAPALEM

మొదటి భాగము.

ఇయ్యది
ఏలూరులో ఫస్టుగ్రేడు ప్లీడరుగా నుండిన
దాసు శ్రీరామమంత్రిచే
రచియింపఁబడియె.

Reprint.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె.

1929.

opy Right. Price As. 4.

# PREFACE.

Though written somewhat after the fashion of *Srinadha's Veedhi*, this book has deviated from it in many points as the reader will see. My book unlike *Srinadha's* is not confined to a description of the peculiarities of Telugu Women and it is moreover free from the morbid taste which is met with in the pages of *Srinadha's* book. This pamphlet termed the "*Brahmana Prasamsa*" treats of the Brahmins and forms the opening chapter to my intended work *viz.* a description of all the principal castes of the Telugu people. It might be said by some that I am not altogether impartial and that the remarks applied to one sect may, with equal truth and force, be applied to another. To this, I can only say that I am as impartial as I can be and that poetic fancy cannot be altogether judged by any hard and fast rule. I may also say that among others it is my object in writing this to smooth down the many and unpleasant differences between sect and sect and in fact in this, as well as in some of my previous books, I have ventured to preach my pet exhortation—Inter-marriages among sub-sects of Brahmins and their advantages.

In the latter portion of the book which has been printed during my absence in a distant place one may find wrong punctuation here and there and I beg to say that such will be carefully corrected in the second edition.

In conclusion I beg to point out that there is a great need in Vernacular Literature of books containing witty and painless observations on social matters; it is such literature that has done so much in moulding the present polished manners of European countries. I therefore beseech my readers, to take the remarks contained herein in the spirit in which they are offered and to encourage me to bring out the other parts of the work.

ELLORE, 15–7–99. DASU SRIRAMULU.

—:o:—

# పీఠిక

శ్రీనాథుని 'వీధినాటకము' ననుసరించి కొంతవరకు వ్రాయఁబడినప్పటికి దానికిని నా పుస్తకమునకును అనేక విషయములలో భేదమున్నటులఁ జదువరులకందరకు విశదము కాఁగలదు. శ్రీనాథుని వీధిలో నాంధ్ర స్త్రీవర్ణనము మాత్ర మతిశృంగారముగా వర్ణింపబడియె. ఈ నా పుస్తకములో శ్రీనాథునిలోనున్న యాయతిశృంగారము గానరానీక తెనుఁగు దేశపువారల ప్రకారములు మాత్రము కొంచెము చమత్కృతితో స్వాభావికముగా వర్ణించితి. ఈయది తెనుగుదేశములలోఁగల ముఖ్యవర్ణములవారిని వర్ణింప నుద్యమించిన నా 'తెలుగునాడ'ను మహావీధిలో 'బ్రాహ్మణ ప్రశంస' యను ప్రథమభాగము. ఇందు ఆంధ్ర బ్రాహ్మణులలోని పలు తెఱఁగులవారి కులవర్తనములు, ఆచారవ్యవహారములు, వేష భాషలు మున్నగునవి వ్రాయఁబడియుండె. ఇందొక తెగనుగుఱించి వ్రాసినవర్ణనలు మఱొక తెగవారికి సంబంధించుననియు నియ్యది నిష్పక్షపాత బుద్ధితో వ్రాయబడి యుండలేదనియుఁ గొందఱందురేమో. కవిత్వపు పసచెడకుండ సాధ్యమైనంత నిష్పక్షపాత బుద్ధితో నాశక్తికొలఁది వర్ణించియుంటినేగాని వేరొండుగాదని చెప్పగలను. ఇదియునుంగాక మన దేశములో బ్రాహ్మణజాతిలోఁగల వివిధశాఖలవారు అనవసరముగాఁ గల్పించుకొను వివాదలుతగ్గింపవలెనని నా యుద్దేశము. బ్రాహ్మణశాఖలలో వివాహ సంబంధము లుం

డుట శ్రేయోదాయకమని నాయభిప్రాయము. ఈ యభిప్రాయమును ఈ పుస్తకమందేగాక యింతకముందు నాచే రచింపఁబడిన యితర గ్రంథములలోఁగూడ వెల్లడిచేసితిని.

ఈపుస్తకపు తుదిభాగము నే గ్రామాంతరమున నుండు నవసరమున ముద్రింపఁబడినదగుటచే నచ్చటచ్చట గొన్ని ముద్రాస్ఖాలిత్యములు దోపవచ్చును. అట్టివానిని రెండవకూర్పున సరిచేసికొందును.

సంఘవిషయములఁ గూర్చి అబాధకములగు చమత్కార కావ్యములు మనదేశభాషలలో లేవు. ఐరోపాఖండమువారి ప్రస్తుత నాగరిక ప్రవర్తనమునకు కారణభూతములైనవి యిట్టికావ్యములేయని నేను జెప్పనవసరము లేదు. కనుక చదువరులారా! యీపుస్తకమునందు విశేషములను, వర్ణనలనుగురించి మనసున వేరుగాఁదలంపక నాయుద్దేశము నాలోచించి మన్నించి చదివి తక్కిన భాగములుకూడ త్వరలో వెలువడునటుల నన్ను ప్రోత్సాహపఱచెదరని నమ్ముచున్నాను.

ఏలూరు,
15-7-99.

దాసు శ్రీరాములు



శ్రీరస్తు.

# తెలుఁగునాడు.

(స్తుత్యాదికము.)



పరమున్ మహేశుని భ
జించి రసంబుఘటింప గాళిహా
స్తీపురమున్ బురాణపురి
శ్రీగిరి యెల్లలుగాఁ దలిర్చు నా
నాపుర మానితంబయిన
నాఁటఁజెలంగు దెలుంగుబల్లెలన్
గాపుర ముండువారల ప్ర
కారము వీధియొనర్తుఁ [illegible]త్రగన్.

ఉ. లోకవితానమేలు పరలోకవిభుం డఖిలంబుగూర్చె నా
నాకవితాకునం ధనమునం బరితృప్తులుగాక నిక్కవా
రాకవితారసంబు లెనయుంగల రద్ధమరేయి దొంగకున్
రాకవితంబయయ్యెవి నిరాకులచిత్తులపాలి భాగ్యముల్.

చ. తెలుగునఁ దేటతెల్లముగఁ దెల్పినమాట వరాలమూటగాఁ
దెలుగున మాటలాడు మనదేశపువారు గణింతు రందుకై

తెలుగనునాటివారల నుతింప నతిశ్రమమంచు నెంచకే
తెలుగున వీధినేయఁదగు • దే ధనిమెచ్చిన మెచ్చుగల్గునే.

కం. కులవర్తనముల నానా
కలనము లాచారముల ప్రకారము లందం
బుల చందంబుల నుడుగుల
పలు తెరగులు నిందుఁజెప్పఁబడుఁ గడువేడ్కన్.

చ. ఇది నవవీధి దీనికి న • నేకరసంబు లనేకనాయకుల్
పదపడి మంచిచెడ్డలును • బాగులు నోగులు మేళ్ళుకీళ్ళునుం
గొదువలు గొప్ప లంధ్రజన • కోటికి నెట్లగునట్లు సెప్పెదన్
మదిఁ బరికించి కోపమును • మానుడు నానుడుగానుడూరకన్.

ఉ. ఉన్నదియున్నయట్లు మధురోక్తులఁ జెప్పినకబ్బమెప్పుడున్
బన్నము నొంద దందరును • బాగని మెత్తురు, లేనిపోని దం
ధన్నలుకొన్ని పన్నుక క • తల్ వెదబెట్టిన నేమి, యన్నమా
పున్నమపూరుపార్థము • భుక్తువు సేసిన బ్రాహ్మణార్థమా.

సీ. భాషీయపద్ధతి • వట్టుదప్పగ నీక
దీర్ఘసమాసంబు • తెలుపుజోక
గూఢార్థసమితిది • క్కునుదేరిచూడక
స్పష్టార్థములజాడ • జారనీక
మరుగుపదంబుల • మార్గంబుద్రొక్కక
తేటమాటలరాచ • బాటవిడక
దూరాన్వయంబుల • దారిమూచూడక
సంకరాలంకార • సరణిగనక



గీ. ఉన్నయది ఉన్నయట్టులు • గన్నయదియు
గన్నయట్టులు విన్నది • విన్నయటుల
అన్నయది యన్నయట్టుల • వన్నెబెట్టి
కవితజెప్పిన సంతోష • మవు జగాన.

సీ. ఉచ్చరించినమాట • యూకొన్నమాత్రనే
యెట్టిదో తాత్పర్య • మెరుగవలయు
ఎఱిగి డెందానఁ జిం • తించిన మాత్రనే
దృష్టాంతమొకటి స్ఫు • రించ వలయు
స్ఫురియించిసరిజూచి • పరికించుమాత్రనే
దోసగిందు లేదని • తోచవలయు
తోచి యొక్కింత యా • లోచించుమాత్రనె
"యౌరా! యథార్థమే" • యనగవలయు

గీ. స్వస్తుతియుఁ బక్షపాతము • సంప్రదాయ
భంగమును, మత్సరము, శాస్త్ర • బాధ, నీతి
లోపమును, నింద, కఠినోక్తి • దోపరాదు
కవిజగచ్ఛ్లాఘనీయమౌఁ • గవితగూర్ప.

ఉ. ఓరుపులేనివాడను మ • హోద్యమమిచ్చి సుధీముఖంబునం
దీరుపులేనివాడను, వి • ధిచ్యుతిలేని కృతిన్ రచింపగా
నేరుపులేనివాడను, గు • ణప్రకరం బెవుడైన నిందునా
కూరుపుజూచి చీయనునొ • కో? తలపెట్టితి నేమి సేయుదున్.

ఉ. లోకములోని యెల్లనర • లోకముల న్నిఖిలప్రవృత్తులం
దేకముగా సృజించెను మ • హేశుడటంచుఁదలంచి యెవ్వడా

లోకము సేయు, వాడె యతి • లోకమతిక్రముడంచు గీతలం
దాకమలాత్తరంగవిభు • డర్జునుతోడ వచించె వింటిరే?.

ఉ. నందునినందనుండు విడ • నాడెభువి న్గలివచ్చెనాడెయ
న్నందుననాటనుండియును • నాలుగుదొమ్మిదితొమ్మిదీరువో
నందననామవత్సరము • నన్ శుభపౌష సితాష్టమిన్ ధరా
నందననామవాసరము • నన్ దొరకొంటిని దీనిఁ జేయఁగన్.

కం. పదునెనిమిదివందల తోం
బదిరెండగు నాంగిలేయ • వత్సరమున ని
ర్వదియొన్మిదవ డిశంబరు
మొదలుగ నివ్వీధిఁజెప్ప • మొదలిడితి వెసన్.

---

# తెలుఁగునాడు

## బ్రాహ్మణప్రశంస

### వైదికులు.

చ. వచనములందుమార్దవము, • వస్త్రములన్మడి, వంటకంబులన్
బచనము సేయుచేతిపరి • పాటి, శ్రుతిస్మృతిచోదితక్రియా
నిచయమునందుభక్తి, గృహిణిన్ సుఖపెట్టుట, వాసవాటికా
శుచితయువైదికోత్తములసొమ్మనవచ్చునసంశయంబుగన్.

సీ. చదివిరా ఋగ్యజు • స్సామముల్ భూర్భువ
స్సువరాది లోకముల్ • సుతులుముట్టు
మెదపిరా పెదవి గుం • భితమ్మృదుస్తుతిపాఠ
సల్లాపముల నల్ల • రాళ్ళు గఱుఁగు
తలచిరా క్షేత్రయా • త్రలు సేతు కాశికా
గంగోత్తరలకు మూ • డంగలీడు
నిలిచిరా సత్కర్మ • నియతిన్మహాధ్వర
కాండంబు పౌండరీ • కంబుదట్టు

గీ. పరచిరా పంచపాళి ద • ర్భాసనములు
ముక్కుమూతల సరిపుత్తు • రొక్కజాము
భళిర! యీపాటి పరిపాటి • తెలుగునాటి
వైదికునితోటి యేమేటి • వచ్చుసాటి.

చ. శమముదమంబు శౌచమును • సత్యము శ్రోత్రము స్మార్తముల్ మృదు
త్వము సరసత్వ మార్యజన • వందనతృప్తి విగర్హిత క్రియా
విముఖత యప్రమాదము వి • వేకము నీశ్వరభక్తి నిశ్చల
త్వము నిరపాయజీవనము • వైదికవృత్తిని మించనున్నదే.

ఉ. నీళ్ళకు నిత్తితోళ్ళకును • నేతికరుళ్ళకు దొడ్డయుత్తరేణ్
వేళ్ళకు దర్భముళ్ళకును • వేదపునోళ్ళకు సన్నకుట్టు వి
స్తళ్ళకు రావిపేళ్ళ కని • శంబును మళ్ళకు పప్పుగూర ప
చ్చళ్ళకు రాగిబిళ్ళకును • సంతసమందుదు రాంధ్రవైదికుల్.

ఉ. తాతలనాటి శాలువులు • దాపటివంక బుజాలపైఁ గడుం
బ్రాతదనాన జిన్గులగు • బాటగునం చొకయింత వింతగా
మూతమడంచివైచి మొగ • ముత్తెగఁ బూసిన బూదిజారగా
జేతుల ఝూరు లొప్ప ధని • జేరగవత్తురు వైదికోత్తముల్.

చ. తెల తెలవారఁ గాల్యములు • దీరిచి స్నానముజేసి బూదిపై
నలది కుశాసనంబుల నొ • యారముమీరఁగ గూరుచుండిని
శ్చలమతిసంధ్యవార్చి విల • సజ్జపమాలిక వేళ్ళద్రిప్పుచున్
మిలమిలఁగన్నుదోయినిని • మీలనవైతురు వైదికోత్తముల్.

చ. విడువకురా ఉతోతఖమ • వేసమరా అదిదుడ్డు రాముడాః
కొడుకయటన్న మాటవిని • కొంకి ఉతోత ఇసేనమంచు శి
ష్యుడు దనవెంటరావడకు • చుంగుడిచే నొకయత్తమాలచొ
ప్పడ నొకచేత దండమిడి • బాటను వైదికవృద్ధు డేగెడిన్.

ఉ. త్రుళ్ళక నీరుకావి మడి • దోవతికమ్ములు వేళ్ళబిళ్ళకు
చ్చెళ్ళిడికట్టి నీళ్ళబుడి • చెంబొకచేతనుఁ బట్టి దారిలో,



జిళ్ళలకొత్తుకొంచు నొక • చేఁ దడికొళ్ళయిబెట్టి పెళ్ళిపం
దిళ్ళకు భోజనానకరు • దెంచును వైదికశేఖరుం డిలన్.

సీ. మోకాళ్లుదాటని • మొరటుగావంచాల
నందియందనిగోచి • యంటదోపి
పిల్లగాలికిదూగి • యల్లాడు చిన్న నే
రెడుగాయవలె జుట్టు • ముడియవైచి
నడునెత్తి పెకచెంప • లెడనెడగాన్పింపఁ
దల నొక్కయంగవ • స్త్రంబుజుట్టి
గీరు గంధపురేఖ • దీర్ఘైన నొసటిపై
పసపక్షతల చుక్క • యొసగనునిచి

గీ. బెదరిచూచుచు బెరవారి • కొదిగికొనుచు
జందెపోగులు చిక్కువోఁ • జమిరికొనుచు
నోటనొకబుక్క ముమ్మాఱు • నొక్కియనుచు
శ్రోత్రియక్షితి దేవతా • నుతుడు వెడలు.

ఉ. లేవరు లెండులెండనిన, • లేచినవారయినం దటాలునం
బోవరు, పోవుచున్ నిలిచి • పోదుముపోదుము త్రోయకుండటం
చీవరు సందు గేస్తునల • యింతురు బెండిలలో సదస్య సం
భావననాడు జూడవలె • బాపనసాముల సాములన్నియున్.

చ. అనుదిన మంగపంచకము • నందరికిన్ వినుపించు బావ డా
దినమును వారబుక్తములు • దెల్పుమరింగరణంబు యోగముల్
వినబడఁజెప్పి త్యాజ్య మొక • వింతగ నీడిచి చెప్పిపై పయిన్
బనిగొని రావె కేవె యని • పాఱున దేమిటిచెప్పుమన్న దా
విన డవి రాహుకేతువుల • వేధలటంచు నెఱుంగ కజ్ఞుడై.

ఉ. సత్తుగ దేవతార్చనవు•సంచుల నున్నని వేల్పురాళ్ళకున్
వత్తులుగాల్చి పూవుఁడి•వాసన దూపిడి గంటగొట్టిమా
కత్తెసరంచులౌక్యులగ్ని•హాంబులఁజొచ్చిన వైదికోత్తముల్
కుత్తుకనిండ బచ్చడియు•గోరసమున్నము దిండ్రునిచ్చలున్

శా. గంగాజోస్యులవారుమీకునునమ•స్కారంబటంచున్వెసన్
వేంగప్పంతులుగారుపల్క వినుచున్•వేదోక్తమాయుష్యమ
స్తుం గేల్దోయినిసాచి పల్కనగుచుం•దోడ్తో మహారాజ! యే
భంగిన్ మాబ్రతుకెల్లమీదనిస్తుతిం•పంజొత్తురాశ్రోత్రియుల్

మ. నినునేమెచ్చిన మెచ్చులా యమృతమా•నీకల్పవృక్షంబునీ
డనునీజందెపు చాటునంబ్రతుకువాడన్ గొప్పసంస్థానమెం
దునబోసేసినమీవెమాయమృతమ•స్తుల్మాప్రభో! పేదవా
డనుగాపాడుమటండ్రువైదికులబిడ్డల్లౌక్యులంగాంచినన్.

సీ. ఉదయించుచున్న సూ•ర్యునివంటి గుండ్రని
ముతకకుంకుమబొట్టు• మొగమునిండ
కొయ్యకరాటాన•గోని వ్రేలమెదిపి రా
చిన నూనెకాటుక•కనులనిండ
అట్టిట్టుగదులాడు•నట్టిమేల్ముత్యాల
మ ముక్కుపోగొకవ్రక్క•మూతినిండ
గోటంచుతోబొద్దు•కుట్టుగుట్టినగట్టి
పైకిణీమోచేతి•పట్లనిండ
గీ. మాలనూలును చీరేల•సాలిసేత
మూరగలిగిన దళముగ•బుంజమిడిన



మేలికమ్మి సొగసుచీరె•మేనునిండ
బ్రియుఁగదియఁడెల్గునాటిశ్రో•త్రియవధూటి.

శా. ఆస్నే చూస్నివషేవొషే చెవుడషే•ఆష్లాగషే యేమిషే
విస్నావర్ష్లులవారిబ్రినష యా•విస్నాయకిస్నారుషే
విస్నం డెంతడివాడె యేళ్ళుపదిషే•వెయ్యేళ్ళ కీడేషుమా
ఓస్నేబ్రికి యీడషే వోయిషుకే•ముంచుందిలే మంచివో
ర్పెస్నేయందురుశ్రోత్రియోత్తమపద•స్త్రీలాంధ్రదేశంబునన్.

సీ. కోడికూయగమేలు•కొనితలవాకిలి
పైపాచిజిమ్మి కే•లాపిజల్లి
దడదడగా దంత•ధావనం బొనరించి
యిల్లల్కిముగ్గిడి•యెనుముఁబిదికి
పొరుగింటికేగి ని•ప్పునుదెచ్చి రాజేసి
మడివలువల నుతికి•పిడిచిమడిచి
బుజముపైనిడి దండె•ములనారవైచి కూ
రలుదరిగికొనియు దం•డులములోడ్చి
పసవురాచుకనీళ్ళ•పైబోసికొని బట్ట
తడిదిగట్టుకొనితీ•ర్థంబుదెచ్చి
నాలుగుసేర్ల తం•ప్పేల దబ్రాగిన్నె
రాచిప్పయొకటి పొయ్•రాళ్ళబెట్టి
గీ. కళపిళ వెసల్లు గ్రాగించి•కమ్మనైన
వంటకాల్జేసి విస్తళ్ళ•వడ్డనములు
పొసగగావించి భయభక్తి•పూర్వకముగ
నుపచరించును వైదిక•యువతి పతిని.

చ. వసుధ నియోగి బాలికనుఁ వైదిక బాలునకిచ్చి చేయఁగా
బస నది యిట్టునట్టనినఁ బాగఁషునిష్షను మంచు నత్తయ
బ్బెస మొనరింపనొక్కతరిఁ పీషవ పెష్షవ మామగారికిన్
మసలక పెష్షు పెష్షు మనుఁ మాషలె పల్కెనటంద్రు గష్షిగన్.

ఉ. పావనమైన వైదికులఁ భాష గొరంతలు పట్టి తెల్పుట
బ్బా వినరాదుగా జెఱకుఁ వంకరబోయిన యంతమాత్రనే
పోవునె తీపి? కొందరిదిఁ పోల్చరు వైదికు పిల్లి ప్రత్తి మేవ్
ప్రేమవనునంద్రు రేఫమదిఁ శ్రీకరముల్ శిఖిబీజముం గదా.

---

నియోగులు.

---

చ. బడిబడి బాంధ బాడబులుఁ బ్రాహ్మణ గేహము గోరుచున్న నీ
నడువడి యెల్లజూడు కరఁణాలను బ్రాహ్మణులందువా సరే
వడి నడు వీధిలో నిలకుఁ వచ్చిన దారిన పొమ్ము పొమ్మటం
చడుగున బుట్టుమంట తలఁకంట నదల్తురు లౌక్యభూసురుల్.

సీ. మెలిబెట్టి విడిచినఁ మీసాలపై గొప్ప
నిమ్మకాయలు రెండుఁ నిలుపవచ్చు
తేటగా తెల్లగాఁ తెగగాలు లంకాకు
పొగచుట్ట జుంజురుఁ బోల్పవచ్చు
నడువీధి రెడ్డిగాఁ లిడి రచ్చదీర్చుచో
సివిలు జడ్జీలనిఁ జెప్పవచ్చు



అసదుగా బొసగించిఁ నొసట బెట్టిన బొట్టు
లొక్కవగా రుప్ఫునిఁ యూదవచ్చు
గీ. వడివడిగ చిన్ననాడైనఁ వడుగునాడు
తడబడుచుఁ జెప్పుకొన్నట్టిఁ తప్పుసంధ్య
ముక్క నాలుగు నిముషాలఁ ముగియవచ్చు
భళిరయనవచ్చు లౌకికఁ బ్రాహ్మణులను.

శా. జ్ఞానాధిక్యము, శాంతి, యర్థిజనరఁక్షాదీక్ష, భూపాలకా
స్థానప్రాపిత వైభవంబు, పటుమంఁత్రప్రజ్ఞయున్, సంతతా
క్షీణం బుగ్గునబెట్టు తల్లియె నియోఁగిబ్రాహ్మణశ్రేణికిన్
మానం బే నగ, మాటలే కవచముల్ఁ మర్యాద లే భాగ్యముల్

ఉ. ముచ్చిలిగుంట జుట్టుముడిఁ మ్రోయఁగ నెత్తి గుళాయి యిస్త్రి
యిచ్చిన కోటు మేనధరిఁయించ బుజాన రుమాలు వైచి తే
గచ్చను జీరు గోచియిడిఁ కట్టిన మల్మలు చెంగు జారగా
నిచ్చిచెడావులందొడగిఁ యేగు నియోగి సుతుండు నిచ్చలున్

ఉ. ద్వారము జేరగానె యవఁధానులుగారదె వచ్చిరే నమ
స్కారములండి రండి పరఁచండికు శాసన మానుగాని గో
చారబలంబు నాకిపుడుఁ చాలునొ చాలదొ చెప్పుడీ పరి
ష్కారముగా నటంద్రు సరఁసంబుగ వైదికు గాంచి లౌకికుల్.

చ. కరణము మంత్రసాని; సరఁకారు ప్రసూతిక; రైతు బిడ్డ ని
బ్బరమగు వ్రాతకోతలు జఁవాబు సవాళ్ళను దంత్రయుక్తి బం
ధురముగ నూరిమీద నొకఁనూరయినం బడుగాక యెన్నడుం
గరణము మీద నొక్కయరఁ కాసయినం బడదంద్రు మానవుల్.

చ. నిరుపమబుద్ధిశాలి కరిఁణీకము జేసిన యూరికాపులె
ల్లరుభువిఁ బాలుబొంగినటుఁ లన్మదిబొంగుచు "దొడ్డవోడుమా
కరణముబిడ్డయింట కలఁ కాలము మేలగు"నంచు గంగగొ
ల్తురు; సరికానివా రతనిఁ దొడ్డిన మేపుదు రాలమందలన్.

చ. నడవడిమంచి వ్రాతకరఁణంబత డెప్పుడు వ్రాయుచుండగన్
దడదడ మ్రోగు నూతకరఁణం బతడన్నిటసున్న యిందరిన్
దడబడజేసి మేతకరఁణంబు గుటుక్కున మ్రింగు నెల్లరా
బడులును బెళ్ళికట్టములుఁ బందరుపజ్జన కొన్నియూళ్ళలోన్.

చ. కరణము నంజనేలదరఁఖాస్తులకాలమె పంటకళ్ళ మం
చెరబడి చేయిసాప రయిఁతెల్లనొ చాలము పావుదెచ్చి య
క్కరగడ తేర్చు మంచదుగఁగా నెకరానికి మాడమీర కం
దరునొసగంగనీనొసటఁనా యుదయించెను బ్రొద్దుపొమ్మనున్.

శా. ఓరీ చాకలి కాళ్ళగ్రుద్దుమని యెఁన్నోసార్లు నేబిల్వలే
దా రావేమిర తిమ్మిరెక్కినదొ తేఁదాబుద్ధి నీచాకిరం
జేరేవోయికఁ జూడునీమదము నాఁకెవ్వారలడ్డంబురా
తేరాద స్త్రీమటంద్రు గ్రామకరణాఁల్తీవ్రప్రభావంతులై.

ఉ. నమ్మిన నమ్మకున్న నదిఁనావశమా జనులాడుకొన్నవా
క్యమ్ములు నేనుజెప్పెదభఁయంపడిపోపడకో నియోగిలో
క మ్మనివార్యకార్య ఘటఁ కమ్మవుగాని పరోపకార శూ
న్యమ్ముఁ మనుస్వప్రయోజనపఁరాయణముల్ దలపోయ దిద్ధరన్.

చ. ముదికరణాలు రాముగుడిఁ మోసలరచ్చలుదీర్చి భారతాల్
జదువుచు లోకవార్తల బ్రఁసంశలనంద్రు తెలుంగుభాష మం



చిది మనపిల్లకాయలు వఁచించెడి యింగిలిపీసుపుస్ పుస్
బెదవులుదాటదెంతటియొఁ ఫేయు బియే యెమియే పఠించినన్.

ఉ. ఈతరి జాతిరాచరికఁ మింతటి దుర్గతిదెచ్చెగాని మా
తాతహయాములో నుడుగుఁ దాటినవారలఁ బట్టితెచ్చి చ
ట్రాతను గట్టికొట్టి పదిఁ రాత్రులటుంచిన రాజతోడ వి
జ్ఞాతము సేయు వాడొకడుఁ గల్గెనెయందురు వృద్ధలౌకికుల్.

ఉ. స్నానముజేసి సంధ్య నియమఁసానన దీరిచి బొట్టుబెట్టి పీ
ఠానను గూరుచుండి యెలఁడాలరివాణముఁ జోడుచెంబులుం
దా నమరించిమంచి యురఁటాకునవన్నము గూరగాయలున్
దానుభుజించుపై సినపఁదార్థముఁ గొంచు నియోగినిచ్చలున్.

గీ. అడిగినదియిచ్చు త్యాగి సఁత్యమునసేగి
అన్నిగల్గినభోగి భాఁర్యగలయోగి
చిలుమిడనిరాగి వండసేఁర్చిన నియోగి
కంచుదివిటీలతోన జఁగాన గాన.

చ. గడబిడజేసియైన తనుఁ గట్టిగమంత్రము సెప్ప డెప్పు డా
గడమున గట్టుసేయువలెఁ గ్రామపురోహితునంచు తప్పకన్
గడియలు లెక్కబెట్టి సరిఁ కానిది యైనది చూచుకొందురే
బడబడ పాటబాడినను ఁ వట్టగలేరు తెలుంగులౌకికుల్.

ఉ. యజ్ఞము సేయగావలయుఁ నన్నిటిగూర్చుడు నాఁబురోహితుల్
ప్రజ్ఞలుఁ గొట్టి యిచ్చినవఁరాలనుగైకొని మీరు వేదసా
రజ్ఞులు, యాజమానములుఁ రావలెపందు రనంగ లౌకికుం
డజ్ఞులరో కొనుండు మనఁకవ్వియు నాలుగుబండ్లనున్వెసన్

ఉ. కేలఁ గలంబువట్టిన వ•కీలుతనంబొనరించుచున్న నే
కాలము దీర్పుఁజెప్పు, నధి•కారముఁజేసిన గాకితాలు ద
స్త్రాలగుఁగాళ్లుకాయలగుఁ•దప్పకొడల్ కనగాచుకొన్న చూ
లాలినిబోలు క్షుత్తుజెడు • లౌకికవిప్రులలోన నొక్కటర్.

చ. అనుపమమేరుమందరగు•హావళిమూయఁగవచ్చుఁ గాని యీ
మనుజులనోరుమూయదర•మాయనుకొండ్రది యంతవట్టు న
మ్మనలవికో నియోగి తన•వచ్చుడొకాని సహింప డన్యుప
చ్చననుచు దానికేమి విర•జాజులు రాజులుసైత మట్లనే.

మ. కొమరుంబొవటకడ్డమై • మొగలిరే•కుం దమ్మిలంపాకు నం
దముమీఱర్ జడచుట్టపై నిడిన సాం•దాబిళ్ళపైఁ బచ్చలా
లుమురాళింపఁగఁ గూబకుట్టులునుఁ దాం•లూకాలఁ జిల్లాలమ
చ్చెములం దుద్దుల బుష్యరాగములఁదాల్చికట్లుబొమ్మొత్తనె
య్యెముసన్భర్తలప్రీతిగొల్పుదురులౌ•క్యబ్రాహ్మణప్రేయసుల్.

---

## స్త్రీసాధారణవిషయములు.

---

ఉ. కమ్మనిమాట యొక్కటి సు•ఖమ్ముగఁజెప్పద నాలకింపుడీ
యెమ్మెను భోజనంబులకు•నేదయినన్ శుభకార్యవేళలన్
రమ్మని యెంతబిల్చినను • రారొకపట్టున లౌక్యభూసురుల్
బొమ్మనియెంతగెంటినను • పోరొకపట్టున వైదికోత్తముల్



చ. మసలుచుగర్మకాండము:ను•మాయము జేసినరీతిజూచియున్
బస లలిత ప్రవర్తనము • బావినిఁద్రోచినభాతి జూచియున్
వసుధ నియోగిసంధ్యయును • వైదికుచేతివిడెంబటంచునున్
హాసనము జేతురెల్లపుడు • హా పెరవారలు కోడిగాలకున్.

చ. పొసగు సమస్తమున్గలము•పోటునమేటినియోగి కెవ్వడున్
గొస కఖిలంబువైదికున•కున్ సమకూరునుదర్భపోటునన్
వసుమతినేలువారలకు • వచ్చుసమస్తము నీటెపోటునన్
బస వనికొందరిట్లు తెలు•పందొరకొందురు కోడిగాలకున్.

ఉ. ఈయిసుకోలుబళ్ళకడ • నింగిలిపీసులు పీసుపాసుగాఁ [మొ
గూయగఁజొచ్చి యామయిల • గుడ్డలు వంకెదగిల్చిరందు
బ్రోయన నాలకింప రిసి•రో కలికాలముగాలె రామరా
మాయనువృద్ధురాలయిన•స్మార్తవితంతువుమాటిమాటికిన్.

ఉ. కమ్మనికందిపప్పు నురు•గారఁగఁగాచిన నేతిబొట్టు దూ
రమ్మునదావిగ్రమ్ముకొని•రాఁబొగుపెత్తిన యాకుగూరలుం
గుమ్మడిపొట్ల కాకరము•నుంగయు వంగయుదొండబెండశా
కమ్ములుదప్పళంబులను • గల్పిభుజింతురు శాలితండులా
న్నమ్ములుభ్రేవుమంచనుది•నంబరటాకులలోనబ్రాహ్మణుల్.

శా. అచ్చమ్మాయిదియేమిటే; రెయిలటే; • ఆసీయి దేనా;సరే
బుచ్చమ్మా వినలేదటే, గడియలోఁ•జొవచ్చునే కాశికిన్;
అచ్చో దేహముగ్రుద్దుకొదటె అయో•ఆసౌఖ్యమేమందునే
యిచ్ఛారాజ్యమటండ్రు పైరినుగనియెం•తేవింతవిప్రాంగనల్.

ఉ. అంతయునొక్కటే సకల • మాత్మయె నీదిది నాదిదంచు కా
సంతయునెన్న రాదు తన • యాలయు, దార, ధనాధులన్నియున్
భ్రాంతులటంచు బ్రత్యహము • పల్మరుఁ దప్పక చెప్పి శుష్క వే
దాంతులు కొంపదోతురు క • డాపటఁ జోగిసిఁ జేతు రజ్ఞులన్.

చ. వలదని నేను చెప్పి గెలు • వంగలనా యిఁక చాలుచాలు నే
తెలియక యొక్కటన్న నలు • దిక్కుల నన్ బడి యంద్రు కాని లే
తెలిపెదఁ దెంపునం దెలుఁగు • దేశపు స్మార్తుల వియ్యపొత్తులన్
దలచిన ధర్మశాస్త్ర పర • తంత్రులు గారన వచ్చువారలన్.

చ. చెలగిని యోగిశాఖలను • జేతురు వియ్యము భేదమెంచ రు
జ్జ్వలమతులై నకొందరిక • శాఖలు మూడును నాటినాటికిన్
గలయుచు వచ్చుచున్నయవి • గాని యదే మొకొ తక్కు భేదముల్
దళముగఁ బట్టుకొన్న యవి • దైవవశమ్మున నాంధ్రమండలిన్.

మ. వెలినాడున్ దెలగాణెమున్ మురికినా • డ్వైఖ్యాతము న్వేగినా
డు లలింగౌసలనాడు నానయిదునా • డుల్ బుగ్యజుస్సామవి
ఖ్యలశాఖాత్రయివారు ద్రావిడులుస • త్యాషాఢు లార్వేలవా
రలు బల్ నందవరీకులున్ దమిళవా • రల్ పాకనాటీలు; స్మా
ర్తులలోవి స్తరిపొత్తె వియ్యములపొ • త్తుల్లేవు వింతయ్యెడిన్.



## మాధ్వులు.

సీ. జావులావని తురు•ష్కవ్యాహృతులు సెప్ప
సాకుభేకని స్వభా•షలు వచింప
పంతులవారి ప్ర•భావంబు వెలయింప
నాచార్య భావంబు • నధికరింప
ఓర్పుతో రాజకీ•యోద్యోగములు సేయ
ఘనభక్తి దేవతా•ర్చనలు నెఱప
భోగినీ యోగ సం•భోగంబు చాటింప
దవిరిసాల గ్రామ•తీర్థమాడ

గీ. చాల మీగాళ్ళదూల నీ•మాలఁ దొడగ
తప్పకను మేనఁ బంచము•ద్రలు వహింప
లౌక్య వైదికములు చెవుల్ • బట్టిలాగ
మాధ్వులొప్పదు రీయాంధ్ర•మండలమున.

సీ. గట్టిగా నొకపట్టు • పట్టించె నేని ము
ప్పత్తుపాళిగతృణ•ప్రాయమనును
స్వస్తుతిన్నమ్మదే • వరదొడ్డ దేవర
తెలియ ముఖ్యప్రాణ•దేవరయను
పరనింద నిమ్మదే•వర యేను దేవర
రుబ్బుగుండాకార • రూఢిగనును
తత్వబోధలు సేయు • తరినిజీవపదార్థ
బేరెయీశ్వరవస్తు • భేదయనును

గీ. ఘనతరాంగారపుండ్ర శృం • గారకలిత
ముఖమెసుఖమను మైగంధ • లిఖితముద్ర
భద్రవితరణకరణని•ర్నిద్రయునుసు
మాధ్వ డనిశంబు నీయాంధ్రి • మండలమున.

ఉ. జేరము లేనిబేరి, శర•వేగముబెట్టనినారి, దంధణల్
బారనిభేరి, ధర్మపరి•పాలన లేని కచేరి, స్వచ్ఛమై
పారనివారి వంటకము • బాగుగసేయగ నేరనట్టి వ్యా
పారి, యవాహకంబగు స • వారినపోలుదురాంధ్రభూస్థలిన్

ఉ. బాగుగనున్న వానికడ • బంధువు లెల్లరు దారెచేరి యే
లాగుననేని వాని బది•లంబుగఁ దంటసపట్టివైతు రా ఫే
త్యాగియునాయమున్ ద్రవయము•నారయమారకనోడు తాను
ణాగళుపూరిగళ్ ప్రతిది•నంబునుదప్పదుమాధ్వులోగిటన్

సీ. మాతుగళిల్లెన•మ్మగురు రాయరమహా
మధ్వరాయస్తోత్ర•మాడు బేకు
మంత్రగళ్ హేళినా•మగళుస్మరిసి హాను
మద్దేవరార్చన•మాడు బేకు
మహిమ దత్త్రైలోక్య•మాతశ్రీతులసిక
నోడిప్రదక్షిణ•మాడు బేకు
అతిభక్తి శ్రీభాగ•వతకేళి నందకు
మారనమస్కార•మాడు బేకు

గీ. మహితపుణ్యనదీతీర్థ•మాడు భేకు
మానితాంగారపుండ్రగళ్ • మాడు బేకు



బేకు బేకు సదా బేకు • బేకు బేకు
అనుచు మాధ్వులు భాషింతు•రనుదినంబు.

ఉ. కన్నడబాసలోగిట, ని•కం దెలుగంపరితోడ, బైటక
త్యున్నతమైన బెబ్బులి ప్ర•యోగము, లోపట మేకపోతు,గా
ల్పున్న యెడన్నవాబు, పని•యూడిననాడుపకీరు, భూపలిన్
గన్నసనత్కుమారుడుప•గల్,నిశిగాముడు మాధ్వుడెన్నగన్.

మ. విసరుంజేతిరుమాళ్ళతో నడుగులన్•విప్పారు నీమాలతో
తనుకాడుంబయిజార్లతోఁ దలలనూ•దారంగు పాగాలతో
వెసఁబట్టంచులుజారు పైవలువతో• బేషక్ కలందాన్లతోఁ
బన వార్థక్యములోన దాచగలరా•పంతుళ్ళు వారిద్దరన్.

శా. సారోదారులు సాహసోద్ధతసమా•చారుల్ విసోదార్థవి
స్తారుల్ ధీరు లటత్ప్రితాపశిఖసం•తప్తారు లత్యంతగం
భీరుల్ శూరులు దానశౌరులు బదర్•ఫేణీమిఠాలడ్డుకా
హారుల్ పంతులువారుబొల్తురుధరన్•వ్యాపారులై పారుఁ.

సీ. కడుచెల్వమగు బెండ•కాయబొట్టు మొగాన
తతగంధము ద్రాంకి•తములు మేన
మడచితీర్చినజరీ•మధిరయోణి బుజాన
వెలగలయుంగరా•ల్వ్రేళ్ళపైన
అపరంజివిడికడి•యము మణిబంధాన
పగడాలసరము చొ•ప్పడు గళాన
పట్టంచుదట్టంపు•బలుతీకు పుట్టాన
మేలుముత్యాలత•మ్మెట్లతోన

గీ. దత్త్రమపసవ్యమున గలం•దాను సవ్య
భాగమునసుంచి కలముచేఁబట్టి గోవ
కాగితంబుల కొత్తక ప్రేమఁ గాలనునిచి
ఘరుదు బరపర బ్రాయు వేఁపారిగంటె.

ఉ. సమ్మతి వమ్మకర్మ సహా•జంబగుకర్మయటంచు నిమ్మక
ర్మమ్మది దుష్టకర్మయని • బల్కుచునుందురు నోటికేదియ
డ్డమ్ము జగమ్మునం భళిభ•ళాభళి మాధ్వులవంటివారు ని
క్కమ్ముగ లేరు లేరని పుఁకా రుపకారులు కారుకారిలన్.

శా. ఔనో యీనరసింగరాయుడ హుకుం•అంపించినా వాముదార్
ఖానున్ చిత్తమువానిఁ బంపినపనుల్• కావచ్చు సందేహమా
సానాభోగముదా మహాప్రభువులా•సాకేమి యేముండరో
తానాగన్నఱ సేయునున్నతపదో•ద్యన్మాధ్వుడత్యుగ్రుడై.

శా. వీటీమో దివిటీ నటీకుచతటీ•విన్యస్తపాటీరయు
క్ఛాటీమోదికటీపిటీ పటువచో•జంఝూటధీరార్భటీ
ధాటీమోదిఘటీభటీకృతశఠా•దత్తార్థవిస్ఫూర్త్యయః
ఖేటీమోదివినోదిమాధ్వధరణీ•బృందారకుం డిద్ధరన్.

ఉ. మాధ్వగురుండువచ్చునొక•మారు పదేండ్లకు, వచ్చి వారిధ
ర్మాధ్వమ దేయటంచు వరా•హావరహా రొక యగ్నిముద్రకున్
సాధ్వసలీల నిచ్చినను • నాకన డింకను బేకు బేకు బే
కుధ్వనిసేయు, మోతుమున•కుం గరణంబుహిరణ్యమేసుమీ.

చ. విరివిగ నేయినూనియల • వేపుడుకూరలు మెంతు మెంతి చ
ల్లారుగులు నూరుబిండులున•నూనములప్పడము ల్వడెంబులుం



బూరిపూరియొందునుందిరుగ•బోతలనింగువలెస్స మంచిపాల్
పెరుగులు వెన్నమీఁగడలు•పెంపుభళాభళి మాధ్వులోగిటన్

సీ. ఒఱపైనవలిపెంపు • చెఱఁగుగోచీకట్టు
తాటిముచ్చికవంటి • తాలిబొట్టు
చేతులనపరంజి • చిన్నారిపోచీలు
మేలైనమెడఁ బిరి•కీలసజ్జ
కడుఁబీవినడుమున • గంటలమొలనూలు
నెఱిగుల్కుదమ్మలఁ • గరణిపూలు
పదయుగంబున వెండి • పాంజేబులందెలు
బటువుగుబ్బలబిగి • పైఱిణీయుఁ

గీ. గలిగి బంగారుకీల్బొమ్మ•వలెని హంస
గమనమున మెల్లగఁ బడక • గదికిఁ జేరి
యలరి పతితోడఁ జెండ్లాట • లాడి యిష్ట
భోగములఁ దేల్చు వ్యాపారి • పూవుఁబోఁడి.

మ. అనువారంబొకనోముస్నానములు మోఁడ్డాచారముల్చెప్ప జా
లనువస్త్రంబులయందు దేహములజా•లంబారిశుద్ధ్యంబు మా
టనుమాధుర్యముధైర్యముం తెలివితే•టల్ చాలునేఁగానియే
పనియున్ గట్టిగఁ జేయనోరువరు వ్యాఁ•పార్యంగనారత్నముల్.

సీ. బెళగావ్ తలేపేద్దు • బేగపుదంతధా
వనమాడి స్నానవు • మాడికొండు
మడిగట్టుకొండు నేఁమకకూడి దేవతా
ర్చనమాడికొండు బెఁచ్చుగెపదార్థ

ఈశగెభోజన • యిట్టికొండుందాను
మధురభోజనబేగ • మాడికొండు
తెలెబాచియనోడివి • గళిహాకికొండు ని
ష్ఠగెపురాణవు కేళి • సఖిగళువరు

గీ. కూడిహబ్బి వనకెహోగి • కొద్దుహబ్బి
గళుసరవుమాడియర్ రాత్రి • కాలపతిగె
భూరిసంతోషదిందతార్ • భోగిసురుళు
కృతసుకృతపాణి వ్యాపారి • కీరవాణి.

ఉ. కన్నులుద్రిప్ప సోలుగట • కాముకుభహస్తముబట్టు జారుగా
వెన్నునన్నప్పైట నొక • వింతగనంతటసర్ది నిండుగాఁ
బన్నకవెంకుబాయ్ తులసి • బాయ్ మొదలైన సఖీజనంబుతో
గన్నడబాస మాధ్వసతి • కందువలాడు విధంబు గంటిరే.

మ. తెమలుల్ బుణ్యావతీవిలాసము లథో • దేహంబునం, దూర్ధ్వదే
హమునన్ బోడితనంబు, నోటనుసృసిం • హస్తోత్రముల్, కన్నులం
బ్రమదావర్తనముల్, మెడందులసికా • మాలల్, కయిన్ బుష్పహా
రములున్, మాధ్వవితంతుయోగపదసా • రాసారశోభత్తగున్.

మ. నిజమోకల్లయొనేనెరుంగనునరుల్ • నిందింత్రు నిచ్చల్ నియో
గిజనశ్రేణినిఁగుక్క-గుంపనుచు, నంగ్గింత్రెప్డు మాధ్వద్విజ
ప్రజలన్ గాకులటంచు, వైదికుల రా • బందుల్ గదాయంచు, జే
రజమాడందొరకొంద్రు దీనికొక మే • రంగారణంబుండెడిన్.



## వైష్ణవులు.

సీ. గండభేరుండంచుఁగల ధోవతీకట్టు
కొమరైనపట్టెనా • మములబొట్టు
కడుపెద్దముడికిఁ జొ • ప్పడెడి సందెదుజుట్టు
నితరులకెరుకగా • నినిగుట్టు
సామాన్యులకును దుః • స్సాధ్యంబయిన బెట్టు
ద్రవిడభాషాప్రబం • ధములరట్టు
కణ్ణితో దోలినఁ • గాని పారనితట్టు
తిట్టంపుతెఱచాటు • తలియపట్టు

గీ. అట్టులిట్టుల ననరాని • యట్టియట్టు
లెట్టులే దమ్మిపేళిలో • నెట్టునెట్టు
గట్టిగాఁ దెల్గుదేశంబు • బట్టినట్టె
వీరవైష్ణవులను దొట్టు • నారుమట్టు.

ఉ. ఆసరసోక్తి, యామృదుత, • యాగురుభావము, నాప్రసన్నతా
భ్యాసము, నాముఖోద్యత వి • భాసము, నచ్యుతదాసదాసవ
ద్దాసవరేణ్యదాసభట • దాస తదీయకథాసదాసవి
న్యాసనితాంతనైవ్యనట • నాభినయంబును, వైష్ణవార్థముల్.

చ. తళతళనెఱ్ఱఁబార నిరం • తంబునదోమిన తామ్రపాత్రముల్
మిలమిల నున్నగా నలికి • మెత్తిన యత్తిరుమాళిగల్, కడున్
బెళపెళనారఁ దండెములఁ • బ్రేలఁగవైచిన ధౌతవస్త్రముల్
భళిభళి వైష్ణవోత్తముల • పాలిటిభాగ్యము లేమిచెప్పుదున్.

సీ. చీటికిమాటికి • శ్రీమతేరామాను
జాయనమోయంచుఁ • జదువుసాగను
నిరుపమభక్తిచేఁ • బెరుమాళ్లనుఫిరాట్టు
దిరువడిఘళ్ గొల్చి • యొఱఁగుసాగను
సారెసారెకుఁ దిరు•వారాధనంబులఁ
దిరువాయి మొడినోటఁ • దెలుపుసాగను
జ్ఞానులఁగని యడి•యే నడియేను దా
సోహమ్మనుచుఁ బల్కు • నట్టిసాగను

గీ. పరగఁ బన్నిద్దరాళ్వార్లఁ • బరమభక్తి
మించి తిరుమంత్రమొనర సా • యించుసాగను
బాగడుచో వేయినోళ్ళకు • మిఁగులుగొంత
వైష్ణవబ్రాహ్మణులదెదై • వప్రపత్తి.

సీ. తిరుమణి తిరుచూర్ణ • తిరుణాళ్ళు తిరుమంత్ర
తిరుమాళిగయు తిరు • క్కరియమధులు
తిరువీధి తిరుగంబ • తిరునామములు తిరు
వారాధనము తిరు • వాయి మొడియు
తిరువధ్యయనమును • తిరుమంగయాళ్వారు
తిరువేళికయు మఱి • తిరువడిఘళు
తిరుపతి తిరుమల • తిరువీసములు తిరు
ప్పణ్ణేరములు తిరు • ప్పావుమఱియు

గీ. తిరువలిక్కేణి తిరువటూ • ర్తిరువసంద
పురమును తిరువళ్ళూరును • తిరుతులసియు



తిరుతిరు తిరుత్తిరు త్తిరు • తిరుతిరుతిరు
దిరుగువైష్ణవ పరిభాష • తెలివు మఱుగు.

ఉ. ధారుణిమీదగాళ్ళొరయు•దట్టువయిఱ్ఱదగఁగూరుచుండి వి
స్తారపుమోపుగట్టి మడి•సంచులుముందిడి, వెన్క దిండిసం
భారపుమూటపెట్టి యెడ • బాయనిదాసుడుదోల శిష్యసం
చారముకై ప్రయాణమగు• స్వామినిత్రోవనెచూడగావలెన్.

సీ. భుంభుంభురూంభురూం • భుంభుమ్మటంచును
భూరగొమ్ములవారు • ముందునడువ
ఢండండడండడం • ఢంఢమ్మటంచును
ఢంకాలవారొక • వంకనడువ
ఝణ్ఝిఝ్ఝిణీల్ఝిణీల్ • ఝణ్ఝిలటంచును
గిలకకజ్జలవారు • కెలననడువ
గుళుగుళుగ్గుళుగుళు • గ్గుళుగుళ్ళటంచును
గురుసంస్తుతులవార • లొరసినడువ

గీ. రంజితములైన ముత్యాల • పింజరీల
పైడియడ్డల బంగారు • పల్లకీల
చెలగి తిరువీధి వేంచేపు • జేసికొనుచు
వచ్చు జియ్యలవారు శ్రీ • వైష్ణవులను.

సీ. పల్లకీపైనెక్కి • బహుజనంబులుగొల్వ
బూరలూదుచువచ్చు • వారలొకరు
బడుగుగుఱ్ఱంబుల • పైనెక్కి కావటి
వాని బెట్టకవచ్చు • వారలొకరు

కాలుజుట్టుక కుండ • లాలుద్రేలఁగ బాద
చారులై చనుదెంచు • వారలొకరు
తలలుమాపుక ఛత్ర • ధారులై యక్షయ
పాత్రబుచ్చుకవచ్చు • వారలొకరు

గీ. అవని శ్రీరంగమున వేంక • టాచలమున
యాత్రలొనరించువారల • నాశ్రయించి
తిరికూడ్పుండిగడియించు • వారలొకరు
బహువిధంబులు వైష్ణవ • వర్తనములు.

ఉ. దోసమువచ్చునంచు మదిఁ • దోఁచెడినందున కేమిసేయుదున్
జేసినపాపమెప్పుడునుఁ • జెప్పినఁబోవును వైష్ణవుండు ప
న్యాసముజేసెనా విడువ • కారునెలల్ విను వారిమంగళా
శాసనశక్తియెట్టిదొకొ • చప్పునఁదీరును లౌకికార్థముల్.

చ. వినుమనిచెప్పఁబూనితిని • వింతకు, నన్నెవరైనఁజెప్పవో
యనిపలికించిరా యనృత • మాడఁగఁగారణమేమి మాటదా
చను చెవికోతమందునుమి • సంసరణవ్రణపూర్ణశాంతికిన్
ఘనుడగు వైష్ణవోత్తమును • ఖమ్మునఁబొందుమహోపదేశముల్.

చ. చెవిఁబడరాదు సాంబశశి • శేఖరశూలధరాదినామముల్
సవనము లెందుఁగానమిక • స్నానములాగళముల్ ప్రచారమా
వివిధము సంధ్యసంగ్రహము • వెల్లువ లద్భుతకైతవాత్మసం
స్తవములు వైష్ణవోత్తముల • తత్వములంగొనియాడశక్యమే.

ఉ. కోపమువచ్చునేమొమది • గొంచెమునాకుభయంబుదోఁచెడి
న్తాపములెల్లఁదీర్చుటకుఁ • దాపమె హేతువటంద్రు మంచిదే



పాపము వైష్ణవోత్తములు • పల్కినదే నిజ మెట్టులంటిరా
వ్యాపకమైన వజ్రమును • వజ్రమె వ్రయ్యలుసేయజాలెడిన్.

శా. ప్రీతిన్ శిష్యునకున్ సమాశ్రయణమున్ • దీర్ఘేయుచోఁ బాహు
భీతిన్ గంపిలఁజేసిన న్విడువరు • ర్విన్ వైష్ణవుల్ నిర్దయుల్ [వుల్
"తాతాచార్యులవారిముద్రబుజముల్ • తప్పించుకోఁగోరి శూ
లూతంబొరినవీపుదప్ప" దనుఁబూ • ర్వోక్తిప్రకారంబునన్.

ఉ. రచ్చలలోన నన్నుఁ బలు • రవ్వలఁబెట్టిననేమి, వారికిన్
నచ్చిననేమి, కాక మఱి • నచ్చకయుండిననేమి చెప్పెదన్
పిచ్చియొ వెఱ్ఱియో నిజము, • బేర్మిని వైష్ణవుడెంతకాంచనం
బిచ్చిననంతమోక్షమను • నీయకయుండినముక్తి లేదనున్.

చ. తిరుమణి విష్ణుడుండు సిరి • దేటపడన్ దిరుచూర్ణమందు సు
స్థిరముగనుండు వైష్ణవుని • దివ్యముఖంబుననిద్దరున్ సదా
దరలకయుండ్రికిన్ దులసిఁ • దామరనట్లనెయుండ్రటంచుఁ బ
ల్కిరి హరులెందరో సిరులి • కెందరొతద్ధరులెందఱో ధరన్.

ఉ. గౌరవమొప్పశిష్యులకుఁ • గమ్మనితియ్యనిమంచిమంచి ప
న్నీరములారగింపుడని • నెయ్యమునందయచేసికొంచు సాల్
వారిబదేంటిదీకొరత • లాగరు, లాగుటజెప్పునప్పుడా
చారులవారిజెప్పవలె • స్మార్తులఁగీర్తుల నట్టుఁబెట్టుఁడీ.

సీ. చల్దినైవేద్యముల్ • చాటునసేగాని
గ్రామదేవతఁ గొల్వ • రాదటంద్రు
వెలుగుపచ్చడిదింట • మఱుఁగుమాటేకాని
గోంగూర దఱికిరాఁ • గూడదంద్రు

పులిహోరసాద మాఁ•కలిదీఱుట కేగాని
యేకాదశినిఁ దిండి • హేయమంద్రు
ఆత్మసంస్తుతు లవి • యాచారమే కాని
దురభిమానము చాల • దూష్యమంద్రు

గీ. ఘనపటాటోపమెల్ల లౌ•క్యంబెగాని
దంభసంరంభములు సేయఁ • దగదటంద్రు
చెట్టలకుఁ గొంత యుపపత్తి • జెప్పుచుంద్రు
వైష్ణవాచార్యస్వామ్యయ్య • వార్లుగారు.

ఉ. చుంగులు వారధోవతులు•సొంపుగఁగట్టిన యుత్తరీయముల్
కంగులుదీర నంసములు•గ్రమ్మఁగ వ్రేలఁగఁ జల్దిసాదముల్
తంగునఁగొట్టి కోవెలకొ•తాయులఁగొందఱుమంది వైష్ణవుల్
పొంగలిబుట్ట లెత్తికొని•పోవుదు రిండ్లకు వీధివెంబడిన్.

చ. తెలియమునాకుఁ బూర్ణముగ•ధీరులు వైష్ణవు లేమిసేతురో,
చలనముగాన రాదు, తెఱ•చాటునఁ జేతు; రదేమిటంటివా
తలియయటంద్రు; కొంచెము ని•దానముగా నొకయింతవింటివా
గళుకుగళుక్కుమన్గటుకు•గటుక్కుగుటుక్కుగుటుక్కుగుటుక్కనున్

శా. శారుంబూరుగనారగింతురువడ•ప్పణ్ణేరముల్ పూర్ణప
ణ్ణేరంబుల్పులిహోరతైరువడవ•ణ్ణేరంబు దధ్యోదనం
బారంగర్యమధుల్కొళంబుపురితో•హ్యోతైరుమోరున్మహో
దారస్వైరవిహారవైభవు లుదా•త్తప్రాభవుల్ వైష్ణవుల్.

ఉ. కాకరకాయ కట్టొకటి • కైనిడిపోయెడి కాపు జూచి "చీ
యేకడఁగజ్జికాయ లివి•యేల"నఁ గవిని "మంచికూరయౌఁ



గాకరకాయలం" డనుచుఁ•గాపువచింపఁగ "నట్లనా, యవుం
గాకిటుజూపు"మన్నవిని • కాపుసమర్పణసేయఁగా దిరు
ప్పాకముజేసి సాపడెను • వైష్ణవులొక్కరు తొల్లిమెల్లనన్.

ఉ. వైష్ణవునామముల్ గనిన•బాబొకడోర్వ్యోసనాక వానిక్రో
ధోష్ణమునార్పనాతడొక•యుక్తినిఁబన్నె తురుష్కభూమిరా
జిష్ణుతకంచు నాభిపరి•షిక్తముదిద్దుట గాన కాతఁడా
యుష్ణకరాత్మజాలయము•నొయ్యనబోయెనటంద్రు గ్రక్కునన్.

చ. చెఱువున కేగెదుర్ జలము•చెంబునఁబూనదు, లేశమాత్రము
న్మఱుఁగుజరూరు లేదు, తను•మానవులెవ్వరు జూచిరన్నసరే
వెఱువదు, బాహ్యగామియగు•వేళను; సాపడునప్పుడొప్పుగ
న్నెఱిమఱుఁగడ్డముండకను•తీరదు వైష్ణవభూసురాళికిన్.

చ. దిటముగలోనగోచియిడి • తెల్లనిధోవతి గూడకట్టుగాఁ
బటుగతిఁగట్టి జుట్టుముడి, బల్హొయలై వెనుపట్టిమూయఁగా
స్ఫుటముగనూర్ధ్వపుండ్రములు•శోభిలదవ్వులనవ్వుకొంచుని
వ్వటముగఁగన్నులార్పుచును• వైష్ణవమాణవకుండువచ్చెడిన్.

ఉ. పూచినతంగెడుల్ కతిఁగి•పోసినబొమ్మలు నిల్చిధాత్రిపైఁ
దోచిన క్రొమ్మెఱుంగులమి•తోజ్జ్వలరాజకిరీటకోటిపై
దాచినపద్మరాగములు•దర్పకుదారసత్పటంబుపై
వైచినచిత్రరేఖలల•వైష్ణవసుందరులేమిచెప్పుమున్.

తరువోజ. తిన్ననిసన్నని • తిరుచూర్ణరేఖ
తీరుగా సౌరుగా • దిద్దినమోము

మిన్నఁగా నున్నఁగా • మెఱుఁగారదువ్వి
మేలుగా వీలుగా • మెలచినకొప్పు
చిన్నారి పొన్నారి • చెమరెత్తుచున్న
సిరిగుల్కు నెఱిఁదళ్కు • చెక్కుటద్దములు
వన్నెతో చిన్నెతో • వరుని మెప్పించు
వాసిగా దాసిగా • వైష్ణవయువతి.

ఉ. సారణిమీటుఁ గిన్నరల•పాటిగ సన్ననిగొంతులెత్తి శృం
గారముమీరరాగములు • గాసరిగాఁ బెరుమాళ్ళసన్నిధిన్
హారతులిచ్చువేళల రయిం•పూరము వైష్ణవపమ్మవారలం
గారలదేసుమీ మధుర•గానము తమ్మిళివేళి దోడ్పడన్.

చ. కలదుసుమీ యొకింతయుప•కార మనాథలపట్ల మేటితెం
గళికుడివడ్డాలం దదియుఁ•గానముస్మార్తులతోటిపాటెయెం
దులకిటులంటిరంచు మదిఁ•దోచెడి మీకును శంకదీర్చెదన్
నెలనెలకున్ విత్తతు•వుల నెత్తులు ముంగలిముట్టకుండుటన్.

చ. "ఎడపక సానియిల్మఱిగి•యిల్లనడద్దిర" యంచుఁ దండ్రియ
ప్పడతుకయింటఁగన్మొరగి•బాలకుఁజూడఁ బిపాస దానిపా
వడబయికెత్తి లోనిమిడి • పాలునుగూడునుసాపడంగ "నా
బుడుతఁడు వైష్ణవంబునిలు•పున్సరిగా" నని మెచ్చి వానికై
వడుల గణింపకేగెనట • వైష్ణవుడొక్కఁడు తొల్లివింటిరే.

---



## శైవులు.

---

సీ. భస్మత్రిపుండ్రముల్ • ఫాలదేశంబున
సదునెత్తిమెడమీఁద • గడతలందు
కనుఁగ్రేవలను వీపు•ననుబుజంబులయందుఁ
బ్రామా చేతులందు రొ•మ్మునను బొజ్జ
మణిబంధములఁ గటి•మండలంబున వ్రేళ్ళఁ
బ్రక్కలమోకాళ్ళఁ•బిక్కలందు
సీలమండలనుఁ బా•దాలపై యడుగుల
వ్రేళ్ల మొదళ్ళను • గోళ్ళయందు
గీ. నిచ్చటచ్చటననరాక • నెల్ల యెడల
తనువునిండఁగఁ దెగఁబూసి • తమ్ముఁజూచి
యదరిపడి బ్రహ్మరాక్షసుల్ • బెదరిపార
శైవభూసురు లాంధ్రదే • శమునఁగలరు.

సీ. తలయు గడ్డము మీస • ములు గోళ్లుఁ జంకలు
దండిగాఁ బెంచిగొం•దరుజరింత్రు
మణిగెడురుద్రాక్ష•మాలికల్ మెడయందుఁ
దలయందుఁదాల్చి కొం•దరుజరింత్రు
పులివెంబడించిన•ప్పుడుగూడ భువినీడ
దరియరాదనుచు గొం•దరుజరింత్రు
ఎట్టియాపదనైనఁ • బట్టినట్టివ్రతంబుఁ
దప్పరాదనుచుఁ గొం•దరుజరింత్రు

గీ. బ్రాహ్మణులతోఁ డిపొత్తును • భక్తిమీఁది
వలపు నీరెండునెన్నఁడు • దలఁపునందు
మఱువఁగారావటంచుఁ గొం•దఱుజరింత్రు
శైవభూసురులాంధ్ర దే•శంబునందు.

సీ. పంచాక్షరీమంత్ర•పఠనగోప్యమెకాని
యధ్యయనంబు లం•తంతమాత్ర
మాగమోక్తంబుల • నాచరించుటెకాని
వేదోక్తమదియొక్క • వీసమందు
పట్టెల్లునిండగాఁ • బట్టుపెట్టుటెకాని
కర్మధర్మములెవ్వి • కానరావు
తుదకు నూఱైన వ•త్తులు గాల్చుటేకాని
యౌపాసనములు మా•టాడరాదు

గీ. ధనము వెచ్చించి రాత్రిభో•జనములిడుచు
జనులు గొనియాడగా గణా•ర్చనలెకాని
యజ్ఞయాగాదికముల పే•రైన వినరు
శైవులేమందు నాంధ్రదే•శంబునందు.

చ. పరశివునం దమందదృఢ•భక్తి, యనారతనిందితక్రియా [ తా
చరణమున న్విరక్తి, మధు • సారములోలుకమృదూక్తి దేవ
ద్వారకరణాగమప్రచుర • తంత్రవిశంకటశక్తి, తుందగ
వ్వారపరిపూర్ణభుక్తి, యహా•హా యివి శైవులనై జనంపదల్.

చ. మనుదినముల్ ప్రసాదనియ•మంబునునిత్యమహేశ్వరార్చనం
బును నిరతంబు బిల్వదళ • పూజసదాధృత భవ్యలింగలాం



ఛనమును సర్వదా పటుపి•శాచవితానవిపాటనక్రియా
చణమగుభూతిధారణము • శైవులుమాన్యులుగారె ధారుణిన్

ఉ. కట్టలుకట్టలే కరుచు•గావలెఁ బత్తిరి, మ్రుగ్గుపిండులా
బుట్టలుబుట్టలేతరిగి • పోవలె, మెత్తనిదూదివత్తులా
తుట్టెలుతుట్టెలే చమురు•తో వెలుగన్వలె, నౌప్రసాదమా
తట్టలుతట్టలే కొసలు • దట్టగ, విస్తరినిండగావలెన్
పట్టులుపట్టులౌర యయ•వారులకు న్శివపూజవేళలన్.

సీ. నూరువత్తులవారు • పేరుజెందనివారు
వేయివత్తులవారు • విడియుచోట
వేయివత్తులవారు • వెనుకఁబట్టినవారు
లక్షవత్తులవారు • డాయుచోట
లక్షవత్తులవారు • లావుదూలినవారు
కోటివత్తులవారు • కూడుచోట
కోటివత్తులవారు • కొరకుమాలినవారు
భూరివత్తులవారు • జేరుచోట

గీ. విత్తమునకే ముదావత్తవి•ద్వత్తకేమి
చిత్తసత్తలకేమి ధీ•మత్తకేమి
వత్తులే బత్తులకును మ•హత్తులెన్న
దేవసముతైన శైవభూ • దేవులందు.

ఉ. కాయముభూతిభూషితము • కర్మముతీక్ష్ణముదుర్గమంబు న
త్యాయతినంతరంగగుణ•మద్భుతమైనశిలన్ గరుంగగాఁ
జేయుజగత్తమంబు పస•జించు మహామహిమంబుభానులె
క్కాయను గంటిరే నివురు•గప్పిననిప్పులు శైవభూసురుల్

మ. తమకున్ వృద్ధవితంతుమండలము • వేదాంతార్థసారోపదే
శములన్ శిష్యగణంబులై కొలువగా, • సత్తంచు జిత్తంచు భూ
తములంచున్మరియింద్రియమ్ములనుచున్ • దత్తంచుత్వమ్మంచసి
క్రమమంచుం బరమాత్మయంచు గురురా • ట్కారుణ్యమంచుం దవై
వమమంచుం బహుధావచింతురు వహా • వ్యావృద్ధశైవాగ్రణుల్.

ఉ. తత్త్వవిదుల్ శివద్విజులు • దారు వచింతురు వారికెప్డ్రపే
తత్త్వము లేదుగాన తను • దాహము గూడదటంచు; బాగుదే
వత్వమునందు వారలకు • వచ్చునధోగతులాసమాధివా
సత్వమునన్ గతంబెరుఁగ • జాలవిరుద్ధముగాఁగనంబడున్.

ఉ. తల్లికిభారమా శిశువు, • తామరతూటికి పువ్వుభారమా,
విల్లొకభారమా కడిఁది • వీరున, కొంటెకు గూను భారమా,
వల్లికి భారమా ఫలము, • బర్రెకుఁ గొమ్ములు భారమా, నుతుల్
చెల్లును లింగధారులకు • లింగవుఁగాయలు భారమా మహిన్.

శా. భూతప్రేతపిశాచరాక్షసగణం • బుల్ శాకినీఢాకినీ ప్రాయం
బ్రాతంబుల్ భయకంపమందితొలఁగన్ • హ్రాంహ్రీం ఫటోస్వా
చాతంకంబులు మానిమంత్రమహిమా • వ్యాప్తిన్ గ్రహాగ్రస్తలం
బ్రీతిన్ దండనలాడఁజేతురు గ్రహా • వేశంబులన్ శాంకరుల్.

ఉ. లింగముఁబోయినం బ్రతుకు • లేదని శైవులు లింగరక్షణన్
భంగము లేక సేయుదురు; • ప్రాగ్భవసంచితపాపశక్తిమై
లింగముఁబోయినం దెలియ • లేరది మానవులంచుఁ గొందఱా
లింగముఁబోయినం బదులు • లింగము దాల్తురు భక్తిమీరఁగన్.



ఉ. మర్త్యత లింగధారణము • మాత్రన బోవు నమర్త్యభావమే
కీర్త్యము శైవవిప్రతతికిన్, బ్రతుకందరితోఁటిపాటె, యా
మర్త్యత కేమియర్థమొయ • మర్త్యత కేమొయొ లింగమాదటన్
మర్త్యతమంటపాలగున • మర్త్యతఁగంటిరె మంటిపాలగున్.

చ. వడివడిగాహరీయనిన • వారకమూతురుగర్ణరంధ్రముల్
తొడరిహరాయటన్నఁ దమి • తోఁ దమ మేనులు దామెఱుంగ రా
గుడితలకట్టుభేదమున • కున్ రసభేదము నొందునట్టి దె
క్కడిపని శైవభూసురశి • ఖామణులందునఁ దక్కలాతులన్.

ఉ. కొందఱభూతకోటిబురి • కొల్పుదునం చదలించి లోగొనుం
గొందరియింట నౌకరయి • కొల్చి మతుల్ కరగించియిష్టుడౌ
నందినజుట్టుబట్టుకొను • నందకయుంటినఁగాళ్ళుబట్టున
స్పందవిచారశీలుఁడగు • శైవమహీసురశేఖరుండిలన్.

చ. అడవి నెడారి దారిఁ జను • నప్పుడు శైవమహానుభావుఁడో ప్రయీ
రుఁడొకఁడు వెంబడించినఁ బ • రుంగిడఁ గాలికొలందిఁ జొచ్చి
మిడిమిడిదొంగపోటులకు • మిక్కిలి యయ్యోను లింగపోటటం
చడుగిడనేజ కీశ్వరహా • రా శివశంకరయంచుఁ గూయిడున్.

శా. అయ్యా శైవులఁ బిల్చు చోజనులు పే • రయ్యయ్య వారంద్రుశే
రయ్యం ద్రొక్కరు పేరయం ద్రొరులు పే • రారాధ్యుడం ద్రొక్కరా
యయ్యన్ బేరయ లింగమంద్రొకళులా • య్యం బేరలింగం బటం
ద్రయ్యె వేళల వారు వారు సమయో • క్తానేకనామంబులన్.

ఉ, చర్యలు నామము ల్దెలుపు • శైవులు వైష్ణవులంచు నెవ్వరున్
ధార్యములింగ మొక్కరికే • దప్తము లన్యులకెన్న లింగ యా

చార్యుడురంగలింగమును • శైవులవైష్ణవులందునామసాం
కర్యమునొందఁబూరుషులు • గానఁగరారుమతంబుకట్టడిన్.

చ. మొగమునభూతిరేఖలవి • మూడుఁగణంతలరెండు దీర్చివా
సిగఁబలుజందెపోగులనుఁ • జేర్చిననున్ననిలక్కలింగకా
యగనఁబడుంగనంబడ దొ • య్యారముగం జరలింగమందు రీ
జగమునలింగధారిమత • శాబకుడాడు నియోగిబాలుతోన్.

సీ. సూత్రంబునకు లింగ • సూత్రంబుసహకారి
పొసగుఁ గుంకుమకు వి • భూతితోడు
కరకంకణములసం • గాతముల్ దోరముల్
ధూపగంధము గంధ • లేపసఖము
అవతంసభూషాస • హాయంబు తొగరేకు
రహిఁబదంబులకుఁ బా • రాణినేస్తి
కొనచెవిబొగడల • కనుఁగు మారేడుపత్రి
గోళ్ళకుఁ గాదిలి • గోరిఁటాకు
గీ. భక్తిమహిమకు నరచూపు • ప్రాపునుమ్మ
శాంతభావంబు మందహా • సంబుప్రియము
ఉక్తిమృదుతకు శివనామ • ముపపదంబు
వాసిగను లింగధారమ్మ • వారలకును.

సీ. వేఁగుజామునలేచి • వీధిగుమ్మము జిమ్మి
యిల్లూడ్చి యావెనకఁ • బల్లిదోమి
గోమయంబునుఁదెచ్చి • గీమునున్నఁగనలికి
కలయంపి వాకిళ్లఁ • గలయఁజల్లి



చిన్నెవన్నెల ముగ్గు • చిగురు బొరలఁదీర్చి
మడిబట్ట లుతికి ప్రొయ్ • బిడకలనిడి
రాఁజేసి మడిగట్టి • రాజాన్నములు వండి
భక్తిమీరఁగఁ బిండి • వట్టుబెట్టి
గీ. వత్తిజోతులు మారేడు • పత్తిరియును
తుమ్మిపూవులు చమురుకుం • దులు విభూతి
పండ్లు పతిశివపూజకే • ర్పాటుజేసి
వాసిగను లింగధారయ్య • వారి నారి.

సీ. తుట్టెగట్టినపిండి • తట్టలోదొకయింత
ముగ్గుపట్టులఁబెట్టు • ముగుదయోర్తు
బూజుబట్టినప్రాత • బూదిగడ్డలుకొన్ని
లింగ లేపముసేయు • లేమయోర్తు
వఱుగుగానెండి ప్రా • బడిన మారెడుపత్రి
శివపూజకొనఁగూర్చు • చేడెయోర్తు
ఏడాది కొక్కతూ • రే చేసిదాచిన
వత్తులు వెలిఁగించు • వనితయోర్తు
గీ. ఉడికియుడకనిమెదుకు నీళ్లోడుపప్పు
కాఁగికాఁగనిచారును • గరిటెనంటి
తొలఁగిజారని కట్టావి • పులుసుఁగూర
పతికివడ్డించు శైవయూ • వవతియోర్తు.

చ. వలపులులెస్స, కూడని వి • వాదలు లేశముగానరావు, కా
వలసినయంత భక్తిగల • వారయినం భయమే కొఱంత భ

ర్తలయెడ లింగధారివని • తాతతి, కయ్యాదివాదిపుణ్యమో,
చెలువలదోషమో, తలప • స్వీకృతలింగశిలామహాత్వమో.

శా. చారుంగూరలు పప్పులుం బులుసుపచ్చళ్ళప్పడాల్ దప్పళా
లూరుంగాయలు మెంతిమజ్జిగలు పాలుంబాయసాన్నంబులుం
గారెల్ బూరెలు బొబ్బట్లుల్దినగ ప • క్కాబంట్లు శైవుల్ స్వచే
ష్టారూఢంబగు కాకకుం బసవగ • డ్డల్ దొడ్డమందుండగన్.

చ. కుడువఁడు భక్ష్యభోజ్యములు • గోరసనీరముఖద్రవంబు లా
నడు మెడబంగరుంగొలుసు • నం దగిలించినలింగకాయలో
విడిసినలింగమూర్తికిని • వేదన సేయక శైవభూసురుం
డడవినొకండు నెండనుఁ బ్ర • యాణము సేసెడివేళ నేనియున్.

చ. పశువుమతంబు శైవమది, • పాముమతంబది వైష్ణవంబు, క
ర్కశములు గావు మాధ్వమది • గట్టిగఁ గోతిమతం; బదెట్లనన్
బసవడు, భాష్యకారులును, • మధ్వుఁడు; నందియు, శేషుఁ, డంజనీ
శిశువును మానవత్వమును • జెంది జనించినవారు కావునన్.

## కరణకమ్మలు.

మ. మత మేదో తెలియంగ రాదు కలదా • మాధ్వాళితో బొత్తు, సం
తతముల్ లౌకికవృత్తి జీవనము, పెద్దల్ వామనాచార్యు నం
చితసిద్ధాంతము వారిదందురు; మతా • సిద్ధాంత మేచందమో
మతి నూహింపఁగ లేరు పో కరణక • మ్మల్ తెల్గు దేశంబునన్.



సీ. నూఱుళ్ళకొకయింటి • వారైనఁ గనరారు
దొఱకిరా యరుదుగాఁ • బురములందు
అమరదు పడుచు బెం • డ్లాడదలంచిన
దొరికెనా యొకసంచి • దులపవలయు
వెతకిమైనను వారి • మతముఁ జెప్పఁగ లేము
దొరికెనా సిద్ధాంత • మెరుకపడదు
పరమవైదికమును • పట్టిచూచిన లేదు
దొరికెనా ముదుసలి • త్రోకుక్కలందు

గీ. అన్నదమ్ములవారలు • గన్నవారి
నడుమవచ్చిన వెనుక నొ • క్కింటనుఁట
దొఱికెనా యొక్కరిద్దరుం • దురు జగాన
విలువగలవారు కరణక • మ్మ లనువారు.

చ. నడవడులన్ని యోగిసరి, • నామము నందును లౌక్యమాధ్వులై
ఫడి, మడిమంత్రలందుఁ దుల • వైదికుతో, నిక వైష్ణవంబు జో
ప్పడు సముదాత్త భాగవత • భక్తిని, యుక్తిగొరంత లేదు వల్
గడలఁ బొసంగె శ్రీ గరణ • గమ్మకుఁ గుమ్మకు లెమ్మతమ్ములన్.

సీ. గుణముమంచిది కాని • గుట్టుకొంచెంబైన
కరణకమ్మలకు జగానఁ గాన
త్యాగభోగమె కాని • ధనసంగ్రహము చాల
కరణకమ్మలకు జగానఁ గాన
మాటబింకమె కాని • మనసునొప్పించుట
కరణకమ్మలకు జగానఁ గాస

పేరుపొడ్డదిగాని • బెట్టువిస్తారంబు
కరణకమ్మలకు జఁగానఁ గాన

గీ. లౌకికములైనవ్యవహార • లాంఛనముల
వేషభాషలక్షాత్రంబు • వెలయఁగాని
బ్రాహ్మణాచారహాని యేఁపట్టులందుఁ
గరణకమ్మలలోన జ • గానఁగాన.

సీ. కొమరైన జలతారు • కోకగట్టునుగాని
గోచిగొప్పది పైటఁ•కొంగుకురుచ
రాణించుమేల్పట్టు•రవికదొడగునుగాని
జేబుపెద్దది దండ•చేయిపొట్టి
ముంజేతికంకణం•బులు పసందేకాని
కడ్డీలులావు లో•దొడ్డి బిగువు
నాణెంపుబంగారు • నత్తుబెట్టునుగాని
గాటుపల్లము రాతి•కట్టుమెఱక

గీ. స్మార్తులందు నియోగుల • మాధ్వులందు
యాజ్ఞవల్క్యులయందు లౌ • క్యప్రవరులఁ
గరణకమ్మల నీనాటి • కాలమందు
వరలు వగలాడిపడుచు పు•వ్వారుబోడి.

---



## యాజ్ఞవల్క్యులు.

---

చ. కుడువంజొచ్చును బ్రాహ్మణార్థముల బెం•కుల్ రాజకీయార్థముల్
నడువంజూచును యాజ్ఞవల్క్యుఁడు ధర్మ•నానోచ్చనీచంబులం
దెడలేక న్నటియించుఁ గాలముకొలం•దింబోవు, నేయెండకా
గొడుగుంబట్టుధనార్జనంబునకు నెం•గ్గుంబ్రొగ్గుతగ్గేమనున్.

---

## గోలకొండ వ్యాపారులు.

---

ఉ. పేరున రావుపంతులని • పెట్టకమానరు, వైష్ణవంబు వి
స్తారము, వైదికంబుగల•దాయని రోసినఁ, గొంతజిక్కు సం
సారముగుట్టువారలదె,•సాధువు లెందును గోలకొండ వ్యా
పారులు లౌక్యవృత్తులన•పారులు, కారులు బల్కరెప్పుడున్.

సీ. శుచిదేరినయొడల్లు • సొగసైన కుచ్చెళ్లు
చిట్టాడుమీగాళ్ళు • జుట్టుముళ్లు
తమ్మెట్లరవజాళ్లు • తమలంపుఁ బసనోళ్లు
రంగురుమాళ్లుంగ•రాలవ్రేళ్లు
రావుపంతులుపేళ్లు • రవరవచప్పుళ్లు
రాతిరియుఁ బగళ్లు • వ్రాయుగీళ్లు
బంగారుమొలత్రాళ్లు • పైజారుజోళ్లు వై
ష్ణవుచేతినీళ్కర•చాటుమళ్లు

గీ. శ్రీశిపొంగళ్ళు సాపాట్లు • సగముపాళ్ళు
పెళ్ళినడవళ్ళు వేయారు • పెట్టుబళ్లు
నిత్యమును గామ్యములు సొమ్ము • నిజము గోల
కొండవ్యాపారులం దాంధ్ర•మండలమున.

సీ. ఎలమిఁ జీవురుబట్టి • యిల్లూడ్చునప్పుడైన
పోనీరు తలజుట్టు • పూలమెరగు
అసదుగా జలకంబు•లాడువేళలనైన
పోనీరు నునుగొప్పు•నూనెమెఱుగు
మడిగట్టి వంటకా•ల్కూడ తేర్చునప్పుడైన
పోనీరు తొడగుఁ•కండాసిమెఱుగు
నాయకాలింగనో•న్నతసౌఖ్యమందైన
పోనీరు కొంతైన • మేనిమెఱుగు
గీ. తనులతా చారుతాశుచి•తా విభూష
ణాంచితాంగవిలాసతా•వార్తినతుల
మతుల సుకృతులఁ గృతచమ•త్కృతులఁ గోల
కొండవ్యాపారసతులఁ జే•ర్కొనఁగఁ జనదె.

---

ద్రావిడులు.

---

ఉ. ద్రావిడవైదికోత్తములు•ధర్మములన్నియు దేశ్యతుల్యముల్
గా వాకకొన్ని భేదములు•గానగవచ్చు శివాత్మమాలికల్



లావు, సదావహింస్రువవఁ•లాల్ కుడిపైటలు, కచ్చకట్టులా
లేవు, వివాహశుల్కములు•లెస్సలు, సాములు దేశయాత్రలం
ద్రావిడుసొమ్ము లంగనల • పూర్వభవార్జితపుణ్యలబ్ధముల్.

---

వివాహములు.

ఉ. చెప్పకయున్న దోషమగుఁ•జెప్పినగోపము లేమి సేయు దున్
జెప్పకతప్పదీవయిపు • సీమలబ్రాహ్మణకోఁటి గన్యకల్
గొప్పగిరాకి పెద్దపడి • గుండున నల్బదిసేర్ల వెండికిన్
జప్పుడు లేకఁ దూఁగు నది•చాలకయున్న మఱొక్కసేరగున్.
ఉ. చెప్పినకార్యమే మెవరు • జేతురు నాపలుకాలకించి, వెం
కప్పకు డెబ్బదేండ్లు వర • సమ్మకు నెన్మిదియేడు లీడుగాఁ
జొప్పడెనంచు నాంధ్రవద•నూరులుతప్పక పొంతనంబులన్
జెప్పుదు రెంతతప్పుపని•చీ! ముసలింబసికాయమెచ్చునే ?
ఉ. అప్పుడె పెండ్లివచ్చె మన•యమ్మికినంచును తల్లిదండ్రియ
న్నప్పలు జెప్పగావినుచు • నాయికఁదోయిలమబ్బెఁ జక్కిలాల్
పప్పులుపాయసాలరిసె • పప్పలుకుప్పలు తెప్ప లప్పరో
యెప్పుడె చెప్పుచెప్పుమని•యీడ్తురు పయ్యెదకొంగుఁబట్టికిల్
గొప్పునకొప్పులై కురులు•గూడనియీడున నాంధ్రబాలికల్.
ఉ. చేతురుకయ్యముల్లడుసు•చెయ్యులవియ్యపురాండ్రు; చాలునీ
కూతురిసారెలో నిడిన•కోక యిదోపదిరెండుమూళ్ళు; నీ
కూతురిసారె నేను గనుఁ•గొంటినిగా పదిమూళ్లె లేదుగా
నీతులులాతికిం దెలుప•నేర్తువటంచును మూతిద్రిప్పుచున్.

---

## అత్తకోడండ్రు.

చ. తెలిపెడి నత్త, కోడలికిఁ • దివ్వెలదివ్వెలదివ్వెలంటుదుర్
దల; శనివారమూపయినిఁ • దాబుధవారమునాఁడునంటుదుర్
దల వినుడమ్మకూఁతులకు; • తథ్యము చెప్పుదుతల్లులార! యం
చలవడెనీళ్లరేవుకడ • నమ్మలునక్కలు గూడియుండఁగన్.

చ. అడిగినఁ బొట్టనిండునటుఁ • లన్నము వెట్టనియత్తతోఁడఁ దా
వడివడి నంబటేరదుగొ • వచ్చెడి! నత్త, యనంగ గోడలా!
బుడబుడ లేలబొమ్మకొలఁ • బుఁరను జూడుమునాదు చేతిలోఁ
దడఁబడ దెప్పుడంచు నుడిఁ • దప్పకకోడలి కత్తసెప్పెడిన్.

చ. అలుకున బిచ్చగానిఁ గనిఁ • యందము పొమ్మనికోడలన్న, వాఁ
డలుఁగుచుఁ బోవఁ ద్రోవఁగనిఁ • యత్తిటురమ్మనిపిల్వ, వాఁడురా,
నిలువక పొమ్ము లేదనిన • నీకిదియేమనివాఁడనన్; సరే
కలదన లేదనన్ దనది • కావలెఁ గోడలి ప్రేమ్యమేమనున్.

ఉ. "కోడల! వీపుదోమఁ"మని • కోరినయత్తనుజూచి "యత్తచే
యాడదు, కాలుపై కెగయు" • నన్న "నయో, మును నేనుమీఁది
తోలూడఁగఁ గాళ్లతో నదిమి • హాయమ్మనితోమితి నత్త వీపు, నే
డీడకువచ్చెదానిఫలఁ • మే కుదుపుంగద కోడలా" యనున్.

చ. చనువునఁ గోతి నెత్తి నొకఁ • చక్కని తాయిసె యత్తవారికుం
డన విని ప్రక్కలై ధరఁ బడన్ విడు; బుట్టినయింటివారికుం
డన విని మెల్లమెల్లన నుఁ • పాయము సేయకడించు నట్లుగాఁ
గొనకొను నత్తగారికిని • గోడలికింగల యానుకూల్యముల్.

---



# పండుగలు.

---

## సంక్రాంతి.

చ. నిరుపమలీల బాలికలు • నిశ్చలభక్తిని యుక్తిసంకురా
తిరినెలఁ జేడగొబ్బిలులు • దీర్తురు వాకిళులందు ముగ్గులన్
బారిపొరిబొమ్మలన్నిలిపి • పూజలు సేతురు బొమ్మరిండ్లలో
బరువడినారఁగించెదరు • పచ్చడిబెల్లము పుల్గమిచ్చులన్,

## అట్లతద్దె.

చ. బడిబడినట్లతద్దెయను • పండుగవచ్చిన సంతసిల్లుచున్
వడిఁ దెలవాఱుచుక్కబొడుఁ • వం గని లేచి సమస్తబాలికల్
మడినిడి పొట్లకాయపరఁ • మాన్నము నన్నము మెక్కియాటలన్
బడిమఱునాఁటనుయ్యెలల • పైఁ దగనూగుటజూడనొప్పదే.

## దీపావళి.

చ. చిటపట టుప్పుటప్పనెడి • సీమటపాకులపెట్టెలెన్ని, యు
ద్భటముగ ధమ్మధమ్మను టుఁపాకులవెన్ని, మతాబులెన్ని, పి
క్కటిలెడి ఝల్లులెన్ని, మఱి • కాకరపూవతులెన్ని, గాల్తురో
చిటముగఁ దెల్లవారతర మోఁదివ్వెలపండుగ రేయి నర్భకుల్.

## వినాయకచవితి.

చ. తొలుదినమే వినాయక చఁతుర్థికి ముందర రాల్ప లేరుగా
యలుగడెయించి పండుగ మఁహాగణనాథుని మంచిమంచిపూ
వులఁ బలుపత్రులంగటికిఁ • బూజలు జేసుక ప్రొద్దుగ్రుంకఁగా
నలపొరుగిండ్లఁ జల్లుకొనుఁ చాడికజెందుదుర్భకావళుల్.

## సంవత్సరాది.

సీ. అలవణ నింబపు • ష్పామ్లరసాలశే
లాటుఖండములుతో • త్రఁ గబళించి
ఇష్టమృష్టాన్నముల్ • తుష్టిగాభుజియించి
విప్రోత్తముఁడుగ్రామ • వీధిఁజేరి
పదిమందిరయితుల • గుదిగూర్చికూర్చుండి
శ్రోత్రపంచాంగంబు • నెత్తిచదివి
ఆదాయములును వ్య • యంబులుసెప్పి కం
దాయంబులకు వేళ • యాయెననిన

గీ. దుడ్డునిండుగనిచ్చిన • దొడ్డవారి
కన్నికందాయములు పూర్ణ • మనుచుజెప్పు
దుడ్డుదుగ్గాని లేదన్న • గొడ్డుబోతు
కన్నికందాయముల శూన్య • మనుచు జెప్పు
నౌర బాపన సంవత్స • రాదినాఁడు.

---

## నానావిధేతరవిషయములు.

---

## పొడుము.

సీ. పాటిపొగాకు బై • ఠయిఁమడ్డిగల బారు
దళసరికొమ్మము • క్కలుగ్రహించి
నడిమినెదివిచి చొ • ప్పడ గణకణలాడు
మేలైననిప్పుల • మీఁదగాచి



మంటికోసను నల్పి • మంచికల్లను నూరి
తడియొత్తిసున్న మిం • త తగవైచి
నేర్పుతోఁ గమ్మని • నేయి కొంచెముఁ జోసి
పొలుపైనవన్నె రాఁ • బొడుముఁజేసి

గీ. వెండిపొన్నుమ్రతగొలుసుబో • బ్బిలిపసందు
సొగమూరెడుబుర్రఁ బో • సుకొని రొండి
నిడి దలచినప్పు కించిత్తు • పొడిగ్రహించి
బుర్రుమనఁ బీల్చుబాపని • ముక్కుముక్కు.

---

## ఇతరవిషయములు.

చ. నలుగురుపట్టుపట్టుమన • నాపలుకెవ్వరువింద్రు, గట్టిగాఁ
దెలిపినఁగోపగింతురుసు • ధీతిలకంబులు, దాని కేమి లే
యుళుకనువిప్రజీవనము • యాచ్న యటంద్రుగృహింద్యజింతురిం
తులుగలవాయటంచుసరి • నాడులవారలునవ్వ నట్లుగన్.

శా. స్మార్తుల్ దూరిరిమాధ్వభూసురునిగ • ర్మభ్రష్టుఁడంచున్వెసన్
స్మార్తుల్మాధ్వులుదూరిరోడకనుము • మ్మార్తున్వ్రతభ్రష్టుగా
శ్రీవైష్ణవవిప్రునందు నుభయ • భ్రష్టత్వమం ద్రిద్దరున్
ధూర్తత్వంబున విష్ణువాసరమునం • దుం దద్దినం బచ్చెనన్.

ఉ. ఉండికి బత్తెమిండు నెలఁ • దీరిన దింకొకయిద్దు మప్పుగా
పిండదితీరులోన జమ • యిత్తునటంచును గంపదుల్పఁగాఁ
బిండినవంటలోన సగ • బాలు హరించునుపాలివాడు బా
పండొనరించునేద్యమున • బాగొకజట్టు నతండు నిల్చుటే.

చ. మలుమలులంచువచ్చినవి•మంచివిగావవి, యే మొ కానియ
ర్నెలలకుఁజిగ్గు చీయొడలు•నిండిన దట్టపు తాటిపాకచా
పులు మసువాకపుష్క రము•పూచిమడంతనుగట్టి చాకిక్
నెలకొకసారిగా నుదుక•నిండని యందురువృద్ధభూసురుల్.

ఉ. తిండ్లరబాలుమజ్జిగలు•తేటతుపారపునీళ్ళు, వప్పులే
దిండ్లొకచెంపఁగప్పిగసి•యెండయువానయుదూలిపోదు,
డేండ్లకునైనుసారు లుతి•కించినబట్టలు, నేమిజెప్పొదుఁ
బెండ్లమువీాదనింటిపయిఁ•బెత్తనముంచినవానిసౌఖ్యముఁ


---


తె లు గు నా డు

బ్రాహ్మణప్రశంస సంపూర్ణము.

9369

---





# END OF TITLE